www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 89 | మంగళవారం 7, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం.

వార్త 2లో

# మనకు మనమే పోటీ

- కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ
- ప్రధాని మోదీకి సిఎం రేవంత్ వినతి



వార్త 2లో



కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.



# త్వరలో బుల్లెట్ ట్రైన్

### ప్రధాని మోడీ

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ కాంగ్రెస్‌కు ..గ్రీన్ కో ఎన్నికల బాండ్లు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది.

వివరాలు 2లో



## తప్పులేత్తితే జైలుకా !

: కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రం లోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు.




## మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సోమ వారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మా సనం విచారణ చేపట్టింది.

వార్త 2లో

## పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు.

# ఇక మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్

- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్



వార్త 8లో

ఆరాంఘర్– జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘూర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు.






## ఢిల్లీ సిఎం అతిషీ పై అనుచిత వ్యాఖ్యలు

ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు.

వార్త 2లో



## బెంగళూరులో హెచ్ఎంపీవీ వైరస్

కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటా న్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలి సిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది.

వార్త 2లో



# 20 లక్షల ఇళ్ళ లక్ష్యం

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

వార్త 4లో

# కేటీఆర్‌కు మళ్ళీ నోటీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.

# బీజేపీ కాంగ్రెస్‌కు ..గ్రీన్ కో ఎన్నికల బాండ్లు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా–ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# తప్పులేత్తితే జైలుకా ! : కవిత

ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కాచెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరఫున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

## గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు.

# మనకు మనమే పోటీ

## కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ

## ప్రధాని మోదీకి సిఎం రేవంత్ వినతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్–సికింద్రాబాద్ (12757–12758), గుంటూరు– సికింద్రాబాద్– గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201–17202), సికింద్రాబాద్– సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233–17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603–12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్– సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589–12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# త్వరలో బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

# బెంగళూరులో హెచ్ఎంపీవీ వైరస్

## ప్రత్యేక సమావేశమైన

## కర్ణాటక ప్రభుత్వం

బెంగళూరు, అక్షిత ప్రతినిధి :

కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాగా, హ్యూమన్ మెటా న్యూమోవైరస్‌ను మొదట 2001లో గుర్తించారు. 2011–12లో అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. హెచ్ఎంపీవీ వైరస్ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారినిగానీ, వైరస్‌తో కలుషితమైన వస్తువులనుగానీ తాకి.. ఆ చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకితే వైరస్ సోకుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికంగా ఉంటుంది. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్‌లపాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావడం మంచిది.

# ఢిల్లీ సిఎం అతిషీ పై అనుచిత వ్యాఖ్యలు

## మీడియా ముందు భోరున విలపించిన అతిషి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు' అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లర్గ÷నాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్?గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అఫ్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు. అతిశీ కంటే ముందుగా రమేష్ బిధూరి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపైన ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. కల్కాజీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా చేస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు.

# 27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి, అక్షిత ప్రతినిధి :

ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. '4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది'అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# మెటానిమో వైరస్ కేసులతో ఎపి అప్రమత్తం

అమరావతి, కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రానికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు. నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 'పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను కూడా సిద్ధంగా ఉంచాం. యాంటీ డ్రగ్ డోస్ మందులను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో నూతన ప్రొటోకాల్ అమలు చేస్తున్నాం' అని మంత్రి వెల్లడించారు.

# ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండలోని టిజిఎస్ ఆర్టీసి బస్ డిపోలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మంత్రి కొండా సురేఖ అనంతరం ప్రారంభించిన బస్సులో ప్రయాణించిన మంత్రులు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, మేయర్ గుండు సుధారాణి, ఎంపి కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ లు ప్రావీణ్య, సత్య శారద తదితరులు పాల్గొన్నారు.





# జి.హెచ్.ఎం.సి సెక్షన్ అధికారి సహకారంతో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ లోని రోడ్ నంబర్ ఆర్టీసీ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 400 గజములలో భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు ఇట్టి అక్రమ నిర్మాణం పైన స్థానికులు భారీ ఎత్తున ఫిర్యాదులు చేసిన గాని జిహెచ్ఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంటున్నారు ఓ సెక్షన్ అధికారి అయితే ఫిర్యాదుదారులను బెదిరించడం గమనార్వం ఇట్టి షెడ్డు నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు గతంలో కూడా ఇలాగే ఏలాంటి అనుమతులు లేకుండా ఇదే దీప్తి శ్రీనగర్ లో రెండు షెడ్లు నిర్మించి వ్యాపారం చేస్తున్నాడు అతనికి ఇలాంటి వ్యవహారాలు అలవాటు అయినవి కాబట్టి జిహెచ్ఎంసి అధికారులను లొంగదీసుకుని అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఇట్టి నిర్మాణం వలన ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో నష్టం చేకూరుతుంది జిహెచ్ఎంసి నిధులకు భారీ ఎత్తున గండి పడుతుంది కావున వెంటనే సంబంధిత అధికారులు అయినటువంటి డిప్యూటీ కమిషనర్ , ఏసిపి పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణం పైన చర్యలు తీసుకుంటూ ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని సెక్షన్ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తా అని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

# జనతా క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించిన ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ

## -బ్యాటింగ్ ప్రారంభించిన పిఎస్ఆర్ యూత్ జిల్లా అధ్యక్షుడు దుంపల రవికుమార్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జనతా సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో



జనతా క్రికెట్ టోర్నమెంటు షేక్ జలీల్ భరత్, రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ యొక్క క్రికెట్ టోర్నమెంటును ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు. పిఎస్ఆర్ యూత్ జిల్లా అధ్యక్షుడు దుంపల రవి కుమార్ బ్యాట్ పట్టుకొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీను డివిజన్ కాంగ్రెస్ నాయకులు జగదీష్ డాక్టర్ పేర్ల హర్ష తేజ ప్రముఖ డాక్టర్ సామల అమరనాథ్ దొబ్బేటి ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 26 టీంలు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొననున్నాయి.



# కాంగ్రెస్ ప్రభుత్వంను రైతన్నలు పాతరేస్తారు

## -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15000 ఇస్తామని 12000 లకు కుదించి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతంగానికి సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ పంప్ జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రైతన్న మద్దతు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించి రైతన్నల పొట్ట కొట్టారన్నారు.రైతులకు జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి వారి పొట్ట కొట్టిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వంను అదే రైతన్నలు మట్టిలో కలిపిస్తారన్నారు. కేసీఆర్ రైతన్న పాలిట రైతు బంధు గా నిలిచారు. రేవంత్ రెడ్డి రైతన్న పాలిట రాబందుగా మిగులుతారన్నారు. తెలంగాణ చరిత్ర లో రేవంత్ రైతు ద్రోహిగా మిగిలిపోతాడు, కాంగ్రెస్ రైతంగానికి చేసిన ఈ ద్రోహం తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా ఉండిపోతుందనీస్థానిక శాసనసభ్యురాలు జిల్లా మంత్రి ఈ నియోజకవర్గం సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు, నమ్మి ఓటు వేసిన పాపానికి నియోజకవర్గం అభివృద్ధి ని అంధకారంలో ముంచేసారనీఅనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ఒక్కటి అంటే ఒక్క హామీ





నెరవేర్చకుండా ప్రజల జీవితాలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి లేని పక్షంలో రానున్న రోజుల్లో మా బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి.

## డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

## మదీనా తుల్ ఉలూమ్ మదర్సా ఆధ్యాత్మిక చైతన్యానికి పునాదిగా నిలిచింది...

## ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్లామెంబర్...మౌలానా అబూ తాలిబ్ రహమాని

## మదీనా తుల్ ఉలూమ్ మదర్సా

## భారీ బహిరంగ సభకు కదం తొక్కిన ఆధ్యాత్మికవేత్తలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



విద్యా సంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మదీనా తుల్ ఉలూం మదర్స స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విజ్ఞానంతో పాటు సమాజం పై అవగాహన కల్పించాలన్నారు. మదీనా తుల్.. ఉలూమ్ మదర్స చక్కని నడవడికతో కూడిన ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందించి ఉభయ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు పొందడం కోదాడకే గర్వకారణం అన్నారు. గత 50 ఏళ్లుగా మదర్ స ను స్థాపించి ఉచిత వసతితో విద్యను అందిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రాషాదీ, మౌలానా అహ్మద్ నద్వి లు అభినందనీయులన్నారు. మరో ముఖ్య అతిథి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా నంబర్ మౌలానా అబూ తాలిబ్ రహమానీ మాట్లాడుతూ కోదాడలో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందిస్తూ విరాజిల్లుతున్న మదర్స ఆధ్యాత్మిక సామాజిక చైతన్యానికి పునాదిగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో ధర్మరక్షణ ఆధ్యాత్మిక విద్యాసంస్థలతోనే జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు మదర్సాలో గత 50 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులు హాఫీజ్ కోర్సులు పూర్తి చేయడం అభినందనీయమన్నారు .పేదల కోసమే విద్యాసంస్థను ఏర్పాటు చేసి లాభాపేక్ష లేకుండా ధర్మరక్షణ కోసం సమాజ బాగు కోసం కృషి చేస్తున్న మౌలానా అబ్దుల్ ఖాదిర్ రషాది ఆదర్శప్రాయులన్నారు మదర్సాలో విద్య పూర్తి చేసిన విద్యార్థులు మదర్సా యొక్క ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఖురాన్ లోని సమాజ హిత అంశాలను ఆయన ప్రస్తావించారు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వర్ణోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చారు. మదర్సా మైదానం మొత్తం జనంతో కిటకిటలాడింది అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక ప్రసంగాలు అల్లాను కీర్తిస్తూ పాడిన స్తోత్రాలు సభికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి నిర్వాహకులు అహ్మద్ మౌలానా నదివి మాట్లాడుతూ మదర్సా స్వర్ణోత్సవాలు కోదాడలో చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.



# అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణిలు అనుకావ్యంజలి, వైష్ణవి చందనలు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ వరంగల్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం అభ్యసిస్తూ తమ క్రీడా ప్రతిభతో సౌత్ జోన్ (దక్షిణ మండలం ) అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ మహిళల పోటీలలో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుకు.,తమ్ముడబోయిన అనూష, కీర్తి ఆరికలు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ సిరిసిల్ల డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం అభ్యసిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక అయ్యారని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి వాలీబాల్ కోచ్ జె రఘువీర్ ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు బి వీరస్వామి తెలిపారు. ఈ పోటీలు జనవరి 8 నుండి 12వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణము జె పి ఆర్ విశ్వవిద్యాలయంలో జరుగుతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వేణు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య ఉప్పరపల్లి గ్రామస్తులు పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించారు.

# విద్యుత్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ముత్తమాల ప్రసాద్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నికలు సిద్దిపేటలో జనవరి 4,5 తేదీలలో జరిగినాయి.ఈ మహాసభలలో ఖమ్మం కు చెందిన ముత్తమాల ప్రసాద్ ను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎన్నుకోన్నారు.ప్రసాద్ విద్యుత్ శాఖ లో వివిధ పదవులలో పనిచేసి ఇప్పుడు రాష్ట్రస్థాయి పదవికి ఎంపికయ్యారు. గతంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా జిల్లా ఉపాధ్యక్షుడిగా కంపెనీ కార్యదర్శిగా మూడు దఫాలుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు.గత 25 సంవత్సరాల నుండి కార్మిక ఉద్యోగుల సమస్యల కోసం హక్కుల కోసం అహర్నిశము పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్మిస్తూ ఖమ్మం జిల్లాలో యూనియన్ బలోపేతానికి తన వంతుగా కృషి చేసి కంపెనీ స్థాయి 16 జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ఎంపికై మూడు దఫాలుగా పనిచేసి ప్రస్తుతము రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక అయినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వాటిలో విజయం సాధించాన వాటిలో ప్రధానమైనవి సబ్ స్టేషన్ లో పనిచేసే కార్మికులను జేఎల్ఎంలుగా నియమించే దానిలో టీ టఫ్ ఏర్పడి సబ్ స్టేషన్ కార్మికులను సంస్థలో విలీనం చేసిన పోరాటంలోనూ వేతన ఒప్పంద సమయంలో అధిక వేతనాలు సాధించటం అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు సాధించే పోరాటంలోనూ పీస్ రేట్ కార్మికులకు జీతాలు పెంపుదల లోను సంస్థలు కార్మికులకు కనీస వేతనాలు ఈపీఎఫ్ సాధించే పోరాటాలలోను విస్తృతంగా కార్మికులను ఐక్యము చేసి చైతన్యపరిచే అనేక ఉద్యమాలు నిర్మించి మెరుగైన వేతనాలు ఇప్పించడానికి విశేష కృషి చేసినారు.జిల్లా స్థాయిలోనూ కంపెనీ స్తాయి వరంగల్ లోనూ హైదరాబాదులోనూ జరిగే పోరాటాలకి విశేష కృషి జరిపినారు.తన సేవలకు గుర్తింపుగా ప్రస్తుతం రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్ష పదవి కి ఎంపిక అయినారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు హక్కులు కల్పించడంలో విఫలమైన సందర్భాలలో ఆర్టీసీ ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పోరాటాలలోను తమ సహకారాన్ని అందజేసినారు.అంతేగాక విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాలలోనూ వివిధ స్థాయిలలో అధికారులతో చర్చలు జరపటం లోను సమస్యలు పరిష్కరించడంలోనూ ఇతర యూనియన్ లతో కలిసి ఐక్య పోరాటాలలో ను కీలక పాత్ర పోషిస్తూ ఎంపీడీసీఎల్ లో ప్రమోషన్లు సాధించటం లోను ట్రాన్స్ఫర్స్ ఒక క్రమబద్ధంగా జరపడానికి యాజమాన్యాన్ని ఒప్పించి విజయం సాధించారు.కార్మిక సంక్షేమ పథకాలైన కోటి రూపాయల బీమా ట్రస్ట్ ఏర్పాటు విషయంలోనూ ఇన్సూరెన్స్ సంబంధించి అనేక విషయాలలో యాజమాన్యంతో చర్చలు జరిపింది వాటికి అమలకు విశేష కృషి చేసినారు. ఎం ప్రసాద్ ప్రస్తుత రాష్ట్రస్థాయి ఉపాధ్యక్ష పదవిలో ఉండటం వల్ల ఇటు ఖమ్మం వరంగల్ తెలంగాణ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్మించి ఆర్టిజన్ కన్వర్షన్ లోను పీసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించడానికి విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ డిమాండ్ తో పాటు రాబోయే రోజులలో కార్మికులను ఉద్యోగులను చైతన్య పరుస్తూ యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఒప్పించడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు చేయవలసిన బాధ్యత ఉందని ఈ సమస్యలు పరిష్కారం వరకు తను అవిశ్రాంతంగా పనిచేయవలసి ఉందని తెలియజేశారు.ఈ కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి ఎల్లవేళలా అండదండలుగా ఉంటున్న కార్మిక ఉద్యోగ ఉన్నతాధికారులకు నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన బోయిన వేణు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు రమేశ్ బిధూడీ వ్యాఖ్యలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు తీవ్రంగా ఖండించారు.నిన్న నేలకొండపల్లిలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూడి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.క్షమాపణలు చెప్పని పక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు.బీజేపీ నాయకుల కు మహిళలను కించపరచడం అలవాటు గా మారిందని ఆయన విమర్శించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఐదు దశాబ్దాల యుటిఎఫ్
# మహా ప్రస్థానం




ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జనవరి 5వ తేది నుండి 8వ తేది వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరగనున్నాయి. ఎ.పి యు.టి.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు స్వర్ణోత్సవ మహాసభలుగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాప్రస్థానం గురించి క్లుప్తంగా మననం చేసుకుందాం.1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఎ.పి యు.టి.ఎఫ్ తెలుగు నాట ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటి వరకు ప్రాంతాల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా, కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, క్యాడరు ఉపాధ్యాయులను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్ ఏర్పడింది. అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పని చేయాలన్నది యుటియఫ్ ఆశయం. ఈ ఆశయాలు, లక్ష్యాలు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆదర్శమయ్యాయి. మార్గనిర్దేశం చేశాయి.తొలి తరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళ నాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవై వేల సభ్యత్వాన్నికి చేరుకొని 23 జిల్లాల్లో విస్తరించింది.

ఈ 5 దశాబ్దాల నాటికి తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేలకు పైగా సభ్యత్వంతో కలుపుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షా యాభై వేలు పైగా సభ్యత్వం దాటింది. 2014 తర్వాత ఏర్పడిన ప్రస్తుత నవ్యాంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలోనూ శాఖలు, లక్షకు పైగా సభ్యత్వంతో రాష్ట్రంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా నిలిచింది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది.రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రంగాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది. రాష్ట్రంలో కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్ధతుల్లో ఉద్యమాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నది.యుటియఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించిన పదహారు విద్యా వైజ్ఞానిక మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. ఈ మహాసభల్లో పాలక, ప్రతిపక్ష నేతల ప్రసంగాలు, ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహుతులైన యువ ఉపాధ్యాయులను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించడానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానమైంది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగుదలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసి సంఘంలో హోల్‌టైమర్లుగా పనిచేస్తున్న నాయకత్వం వుంది. ఉపాధ్యాయులతో నిత్య సంబంధాలు కలిగి, నాయకత్వం కింద సుశిక్షుతులైన సైనికుల వలె పని చేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి ప్రధాన మూలం.సంఘ అధికార పత్రికగా 'ఐక్య ఉపాధ్యాయ' 1975లో ప్రారంభించబడింది. ఇందులో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలతో పాటుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల ద్వారా ఉపాధ్యాయులు చైతన్య వంతులయ్యారు. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. సంఘ డైరీ తొలుత 1980లో ప్రారంభించబడింది. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి. అవి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో 'అకడమిక్ సెల్' స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది. ఉపాధ్యాయ సంక్షేమ పథకాన్ని ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు తిరుపతి జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.యుటియఫ్ స్థాపించిన నాటి నుండి విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తునే ఉన్నది. సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘ కార్యకర్తలు అనేక నిర్బంధాలకు గురయ్యారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టయ్యారు.1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన పలువురు ఉపాధ్యాయ అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, ఉపాధ్యాయుల విరాళాలతో శాసన మండలికి ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచారు.యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్ఐ) ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అగ్ర భాగాన నిలిచింది. నాటి నుండి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ఎస్‌టిఎఫ్ఐ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నది. ఇలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు. ఇంతటి మహోన్నత ఉద్యమ చరిత్ర కలిగిన సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్. ఈ స్వర్ణోత్సవ విద్యా వైజ్ఞానిక మహాసభల స్ఫూర్తితో%%రాష్ట్రంలో భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమ దిశా నిర్దేశం చేస్తూ మరింత చైతన్యంతో ముందుకు సాగనున్నది.

## దొంగతనం కేసులో.. ఒక వ్యక్తికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

### కొడంగల్ కోర్ట్ న్యాయమూర్తి బి శ్రీ రామ్ తీర్పు వెల్లడి

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ కోర్ట్ నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష న్యాయమూర్తి బి శ్రీరామ్ 8 సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసులో నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విధించినట్లు కొడంగల్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జీవి సత్యనారాయణ తెలిపారు మండలంలోని హుస్నాబాద్ గ్రామం చెందిన బోయిన మొగలప్ప తండ్రి పేరు బిచ్చప్ప అనే వ్యక్తి ఇంట్లో తేదీ 29- 8- 2016 మధ్యాహ్నం సమయంలో కొడంగల్ కు వెళ్ళగా ఒంటి గంట సమయంలో మొగులయ్య అత్త అయినటువంటి బోయిన కళావతి హుస్నాబాద్ గ్రామంలో తలుపు దగ్గర వేసి లేచి చూసేసరికి ఇంట్లో ఎవరు గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి బుట్టలో పెట్టినటువంటి రెండు కడియాలు అందాజ 30 తులాలు ఎత్తుకొని వెళ్ళినారు అని తెలుపగా నేను వెంటనే హుస్నాబాద్ మా ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తలుపులు తెరుచుకొని ఉన్నాయి అక్కడే చూసేసరికి రెండు కాళ్ళ కడియాలు కనబడలేదు అని తెలుసుకొని చుట్టుపక్కల చుట్టుపక్కల విచారించ గా గుండ్లకుంట నరసమ్మ మరియు బచ్చునుల రాములు ద్వారా తెలిసినది పంతులు మల్లేష్ అనే వ్యక్తి కుదిరిమల గ్రామం చెందిన వ్యక్తి మీ ఇంటి ముందు నుంచి పోయినాడని తెలిపినారు దొంగతనం గురించి ఫిర్యాదు చేయగా అట్టి కడియాల విలువ 6000 రూపాయలు వాటిపై వ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేసి నేరాభియోగపత్రము దాఖలు చేయగా దాఖలు చేయగా కోర్టు కేసు విచారణ తర్వాత మెజిస్ట్రేట్ ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని కొడంగల్ ఎస్సై తెలియజేసినారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని గట్ల మల్లేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మీవెంకట్ రెడ్డి చిన్న కూతురు నవ్య ఆదివారం ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి వారి కుటుంబ న్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు పనుగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజశేఖరరెడ్డి, కమిశెట్టి యాదయ్య, గుండబోయిన సత్తయ్య, నాగరాజు ఉన్నారు.



# 20 లక్షల ఇళ్ళ లక్ష్యం

### సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

### వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం

### ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..



'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# భారతీయ ఆటగాళ్లపై ప్లేస్‌పై సర్వత్రా చర్చ

**అక్షిత ప్రతినిధి :**

ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ కి సమయం ముంచుకొస్తోంది. ఈ టోర్నమెంట్ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హైవోల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. కానీ టెస్టుల్లో వెనకబడిన భారత్ ఇప్పుడు క్వాలిఫై అవుతుందా లేదా అన్నది సందిగ్ధంలో పడింది. ఇదిలా ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎలా ఎంపిక చేస్తారనే దానిపై ఆరా తీస్తున్నారు. రోహిత్ శర్మ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉండటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్.. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12.

# ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన



## మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్

**అక్షిత ప్రతినిధి :**

రాహుల్ ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసిందని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ప్రదర్శన ఆందోళనకరంగా మారిందని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్ 3-1తో గెలచుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. మరోవైపు భారత్ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను గల్లంతు చేసుకుంది. టీమిండియా ప్రదర్శనపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హర్భజన్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరు ప్రస్తావించకుండా విమర్శలు గుప్పించిన హర్భజన్ సింగ్.. సీనియర్ బ్యాటర్లు అయిన రోహిత్ శర్మ, కోహ్లీలకు కూడా చురకలంటించాడు. 'రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడే టీమిండియా మెరుగ్గా ఆడింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచాం. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2024 సాధించాం. కానీ ఆ తర్వాత ఆకస్మాత్తుగా భారత జట్టుకు ఏమైందో నాకు అర్థం కావడం లేదు. గత ఆరు నెలల్లో శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయాం. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై వైట్‌వాష్‌కు గురయ్యాం. తాజాగా ఆస్ట్రేలియా చేతిలో 3-1తో సిరీస్ కోల్పోయాం. ఒక్కసారిగా పతనమైనట్లు అనిపిస్తోంది.కోహ్లీ, రోహిత్ ఎవరైనా ఆట కంటే ఎవరూ ముఖ్యం కాదు. కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే వంటి మ్యాచ్ విన్నర్లు సైతం జట్టులో చోటు కోల్పోయారు. టీమిండియా సూపర్ స్టార్ సంస్కృతిని వదిలి పెట్టాలి. అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్‌లకు ఒక్క అవకాశం ఇవ్వలేదు. పేరున్న ఆటగాళ్లను కాకుండా బాగా ఆడే ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. జస్‌ప్రీత్ బుమ్రా లేకుంటే ఈ సిరీస్‌లో టీమిండియా 0-5తో క్లీన్ స్వీప్ అయ్యేది. అతను అసాధారణ బౌలింగ్‌తో తొలి టెస్ట్‌లో విజయాన్నందించాడు. మిగతా మ్యాచ్‌ల్లో అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయవకాశాలను అందించాడు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.



# మిగులు.. ఎలా చేస్తే లాభం?

శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న డైలామా కొట్టుమిట్టాడుతుంటారు. మరి నిపుణులు ఏమంటున్నారు?

## ఇదీ సంగతి..

పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్కులనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు. దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హెూం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్యలో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.

## నెలనెలా మిగుళ్లతో..

నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చున్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి.

## చివరగా..

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## క్రయవిక్రయాల మధ్య ఊగిసలాట!

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. గత వారం ట్రేడింగ్ ఇందుకు నిదర్శనం. ఆఖర్లో చోటుచేసుకున్న నష్టాలు.. ముందటి లాభాలను మింగేయకపోతే సూచీలు మరింత పై స్థాయిల్లోనే ఉండేవి. ఇక అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 524.04 పాయింట్లు లేదా 0.66 శాతం పెరిగి 79,223.11 వద్ద ఆగింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 191.35 పాయింట్లు లేదా 0.80 శాతం పుంజుకుని 24,004.75 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఎత్తుపల్లాలకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. అయితే బ్యాంకింగ్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో ర్యాలీకి వీలుందనీ అభిప్రాయపడుతున్నారు. కానీ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం.. మార్కెట్ జోష్‌ను బాగా దెబ్బతీస్తున్నది. భారీగా పడిపోతున్న రూపీ ఎక్స్చేంజ్ రేట్లు.. ఇప్పటికే ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీని పరిమితం చేశాయి మరి. ఫలితంగా మరింత రూపాయి క్షీణత.. స్టాక్ మార్కెట్లను ఇంకా ప్రభావితం చేయవచ్చు. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,400 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## రైతు భరోసా పై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



రాయపర్తి అక్షిత ప్రతినిధి

రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ నందుకు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ధర్నా చేపట్టారు. రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తా అని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రైతాంగానికి సంఘీభావం తెలుపుతూ సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని ఖమ్మం – వరంగల్ జాతీయ రహదారి పైమహాధర్న చేపట్టారు. ఈ కార్యక్రమంలోరాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘౌడిశెట్టి రామారావు,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కోలన్ పల్లి సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మాజీ సర్పంచ్ లు కొందటి దయాకర్, భద్రు నాయక్, సుధాకర్ రెడ్డి, జగన్, దేదావత్ వెంకన్న, మండల పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, కంది ప్రభాకర్, భాషబోయిన సుధాకర్, పున్నమయ్య, చిప్ప శ్రీనివాస్, ఊళ్లేంగుల సుధాకర్, ఎల్లస్వామి, చందు నాయక్, జగన్, రవి నాయక్, మైస వెంకటేశం, కుందూరు యాదగిరి రెడ్డి, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, శ్రీనివాస్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో ఉచిత పశు వైద్య శిబిరం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం నందిపాడు మిర్యాలగూడ మున్సిపాలిటీ 11 వార్డ్ లో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 73 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. 80 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో దూడలకు విటమిన్స, మినరల్స్ సంబంధించిన ఇంజక్షన్లు చేశారు.మిర్యాలగూడ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకరరావు, డిఎల్డిఎ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, జెవిఓ జానీ పాషా, విఏ హసీమ్ గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడి గోపాల మిత్రులు డి శ్రీను, ప్రభాకర్, వెంకట్ రెడ్డి,సందీప్ రైతులు పాల్గొన్నారు.

## ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

### మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814

### పురుష ఓటర్లు 2,02,88,543

### వివరాలు వెల్లడించిన ఏపి ఎన్నికల సంఘం


అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18–19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు.. గతంలో పోలిస్తే పోలింగ్ స్టేషన్ల సంఖ్య 46,165 నుండి 46,397కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ప్రచురించబడ్డాయి.. అయితే, అభ్యంతరాలను 28 నవంబర్ 2024 వరకు స్వీకరించామని.. అభ్యంతరాలకు పరిష్కారం చూపి, కొత్త ఓటర్లను చేర్చిన తర్వాత తుది ఓటర్ల జాబితాలు 6 జనవరి 2025న ప్రచురించినట్టు ఈసీ పేర్కొంది.. దీంతో.. గతంలో 2,02,83,021 ఉన్న పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543కి పెరగగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,67,377 నుంచి 2,10,81,814 చేరింది.. ఇక థర్డ్ జెండర్ ఓట్లు 3,394 నుంచి 3,400కి పెరగగా.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,13,53,792 నుంచి 4,13,73,757 పెరిగినట్టు ఈసీ పేర్కొంది.. సర్వీస్‌లో ఉన్న పురుష ఓటర్లు 64,273.. మహిళా ఓటర్లు 2,417.. ఇతర సర్వీసుల్లో ఉన్న ఓటర్లలో పురుషులు 2,03,52,816 మంది.. మహిళా ఓటర్లు 2,10,84,231.. థర్డ్ జెండర్ 3,400గా ఉండడంతో.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,20,935 నుంచి 4,14,40,447కి పెరిగినట్టు ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది ..

# డబుల్ బెడ్ రూమ్ లు తక్షణమే పూర్తి చేసి అర్హులకు అందజేయాలి...

### ప్రజావాణిలో ఫిర్యాదు పత్రం అందజేసిన బిజెపి నాయకులు ఆకుల సతీష్...






మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ పరిధి బౌరంపేట్ దుండిగల్ చర్చి గాగిల్లాపూర్ డబుల్ బెడ్ రూమలూ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన పద్యంలో తక్షణమే నిధుల కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణం పూర్తి చేసి అర్హులైన ప్రజలకు కేటాయించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ, దుండిగల్ మండలం పరిధిలో డబుల్ బెడ్ రూమ్లో బోరంపేట నందు 1640 ప్లాట్లు 120 కోట్ల వ్యయంతో మరియు గాగిల్లాపూర్ నందు ఫస్ట్ సెకండ్ ఫేజ్ 560o640 ప్లాట్లు 90 కోట్ల వ్యయంతో మరియు దుండిగల్ నందు ఫేజ్ 2 నందు 864 ప్లాట్లు 64 కోట్ల వ్యయంతో 2019 సంవత్సరంలో ప్రారంభించి 50 శాతం పనులు పూర్తి చేసిన (దుండిగల్ తప్ప) మిగిలిన నిధుల గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిర్లక్ష్యం అసమర్థత వైఖరి వల్ల ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ పూర్తి చేయలేకపోవడం వల్ల అర్హులైన పేదలకు గుడు దొరికే అవకాశాన్ని కోల్పోవడం కాకుండా, అనవసరమైన ఇంటి కిరాయి అద్దెలతో నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణమై డబుల్ బెడ్ రూమ్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వైఖరి వల్ల పేద ప్రజలకు ఇల్లు దొరికే అవకాశాలు మరింత ఆలస్యం అవుతుందని, కావున తక్షణమే ఈ మూడు ప్రదేశాల్లో డబుల్ బెడ్రూంలో నిర్మాణ దశలను పరిశీలించాలని మరియు నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వానికి విన్నవించి అవసరమైన నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవడం కాకుండా, డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అవడానికి కావలసిన విధంగా చర్యలు తీసుకునే విధంగా హౌసింగ్ బోర్డ్ అధికారులకు సూచనలు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి అరుణ్ రావు ఆంజనేయులు జయశంకర్, చందు కుమార్ గౌడ్ పాండు తదితరులు పాల్గొన్నారు..

# తుది ఓటర్ జాబితా

### 18 ఏళ్లు నిండితే ఓటర్ నమోదు

### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

### తాసిల్దార్ బి.విజయ్ కుమార్



కొడంగల్, అక్షిత ప్రతినిధి :

ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించినప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ లింగయ్య నాయక్, తాసిల్దార్ బి విజయ్ కుమార్ కలిసి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయం తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించు కోవచ్చని అదనపు కలెక్టర్ లింగయ్య నాయక్ తెలిపారు.ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు పరిశీలించి తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్రూమ్‌లు అందజేయాలి..

### గత బిఆర్ఎస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా డబుల్ బెడ్ రూములు ఇచ్చి చేతులు దులుపుకున్నది...

### ఈ ప్రభుత్వమైనా నిరుపేదలను గుర్తించి డబుల్.బెడ్..రూములు అందజేయాలని కార్మిక విభాగం అధ్యక్షులు డిమాండ్..





మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో తెలంగాణ జన సమితి మల్కాజ్గిరి జిల్లా విభాగం అధ్యక్షులు సూరం నరసింహులు ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు ఎన్నికల హామీలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ఎన్నికలు దగ్గర పడటంతో డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు పంపిణీ చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం సరైన పద్ధతిలో చేయకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు అందుకే కర్ర కాల్చి వాత పెట్టారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా హామీలను నిలబెట్టుకోవాలని గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లను గాలికి వదిలేసింది ఈప్రభుత్వం తక్షణమే డబల్ బెడ్రూంలను పూర్తి చేసి తక్షణమే అర్హులైన నిరుపేదలను గుర్తించి అందజేయాలని అందులో భాగంగా భారతదేశంలో అతి పెద్ద పారిశ్రామిక వాడ జీడిమెట్ల ప్రాంతంలో కంపెనీల పని చేస్తున్న చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్న పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రామస్వామి డి.రాము ఉమా మహేశ్వరరావు పద్మ నాగమణి ఈశ్వరమ్మ భాగ్య లక్ష్మి మౌనిక మాధవి రామలక్ష్మి మనిషా కుమారి. తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన

### బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్, ఓటీపీ వివరాలు ఇతరులకు ఇవ్వొద్దు

### గరిడేపల్లి ఎస్ఐ సలికంటి నరేష్

హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల నిర్మూలనకై పటిష్టంగా పనిచేస్తున్నామని గరిడేపల్లి ఎస్ఐ సలికంటి నరేష్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మరియు రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ళ బారినపడి మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంతో వాహనాలు నడపొద్దని అన్నారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చెయ్యొద్దని వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పీరియాడిక్ యాక్షన్ 'కోరా'

కన్నడ నటుడు సునామీ కిట్టి హీరోగా నటిస్తున్న చిత్రం 'కోర'. ఒరాటశ్రీ దర్శకుడు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఛరిష్మా కథానాయిక. ఈ సినిమా టీజర్ను అగ్ర నటుడు విజయ్ సేతుపతి సోషల్‌మీడియా వేదికగా విడుదల చేశారు. హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. లవ్, యాక్షన్ జోనర్‌లో వినూత్న కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, పాన్ ఇండియా సినిమాగా అందరినీ మెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: బీఆర్ హేమంత్ కుమార్, నిర్మాతలు: డా? ఏబీ నందిని, ఏఎన్ బాలాజీ, పి.మూర్తి, రచన-దర్శకత్వం: ఒరాటశ్రీ.




# స్వప్నాల వాన

దర్శకుడు వి.ఎన్.ఆదిత్య చిత్రీకరించిన మ్యూజికల్ వీడియో 'స్వప్నాల వాన'. శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై అమెరికా డల్లాస్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గోపీకృష్ణ కొటారు ఈ మ్యూజిక్ వీడియోను నిర్మించారు. ఆయన కుమార్తె శ్రీజ కొటారు స్వయంగా పాడి, నటించిన ఈ మ్యూజిక్ వీడియోను దివంగత గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రికి అంకితమిచ్చారు. యశ్వంత్ ఈ వీడియోలోని పాటను రాయగా, పార్థసారథి నేమాని స్వరపరిచారు. ఈ వీడియో లాంచ్ కార్యక్రమం ఇటీవలే జరిగింది. పూర్తిగా అమెరికాలోని డల్లాస్ నగరంలోనే చిత్రీకరణ జరిగిందని, పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సిరివెన్నెల స్ఫూర్తితో పిల్లల కోసం ఈ పాటని రూపొందించామని పార్థసారథి నేమాని తెలిపారు. శ్రీజ ప్రొఫెషనల్ సింగర్‌లా పాడిందని, సందేశాత్మకంగా సాగే ఈ పాట అందరికీ నచ్చుతుందని, వీలైనంత త్వరలో విడుదల చేస్తామని వీఎన్ ఆదిత్య తెలిపారు.



# న్యూఇయర్ లో తన అందాలతో కనువిందు చేస్తున్న ఆషిక రంగనాథ్

# 45 ఎ ఏంటీ విలన్‌గా కూడా కనిపించబోతున్నాడా..? సూర్య 45పై క్రేజీ అప్‌డేట్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య నటించిన కంగువ అభిమానులను నిరాశ పరిచిన విషయం తెలిసిందే. అయితే నిరాశలో ఉన్న తన ఫాలోవర్లు, ఫ్యాన్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45 ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆర్జే బాలాజీ కూడా కనిపించబోతున్నాడట. తాజా వార్తల ప్రకారం ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ సూర్య 45లో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే సూర్య నుంచి ఎలాంటి పర్‌ఫార్మెన్స్ రాబడతాడని అభిమానులు మాత్రం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి.





# త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను.. నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్

ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ . ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్ పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సంక్రాంతి రద్దీకి ప్రత్యేక రైళ్లు

## పలు రూట్లలో ప్రకటించిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ/చర్లపల్లి నుంచి శ్రీకాకుళం రోడ్ మధ్య ఆరు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. జనవరి 11, 12, 15, 16 తేదీల్లో కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. అలాగే, చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డుకు 8, 9 తేదీల్లో రెండు రైళ్లు సర్వీసులందిస్తాయి. కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ (07615) రైలు జనవరి 11, 15 తేదీల్లో సాయంత్రం 5.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకుంటుంది. అలాగే, జనవరి 12, 16 తేదీల్లో శ్రీకాకుళం రోడ్ నుంచి మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.35 గంటలకు కాచిగూడ చేరుకోనుంది. ఈ రైలు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది. ఈ రైలులో అన్నీ థర్డ్ ఏసీ కోచ్‌లే. చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు (07617) జనవరి 8న చర్లపల్లిలో రాత్రి 7.20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకోనుంది. అలాగే, శ్రీకాకుళం రోడ్– చర్లపల్లి (07618) రైలు.. జనవరి 9న మధ్యాహ్నం 2.45 గంటలకు శ్రీకాకుళంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ. శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగనుంది.

# మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన

## దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది' అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఓఖు పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.

# బిఆర్ఎస్ శకం ముగిసింది

## వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ–కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు సీతక్క శంకుస్థాపనలు

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. బల్దియాలో రూ.10 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ, బీటీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించారు. మావల మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి పూజ చేశారు. దుబ్బకూడా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి పనులను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి శా, ఎస్పీ గౌష్ ఆలం, మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమెందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇక మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్

## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

## దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన

## పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆరాంఘర్– జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్ పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హోట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘర్–జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని..



దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని అన్నారని.. కానీ చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్టులు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదులను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఓల్డ్ సిటీలో కూడా హైరేంజ్ అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తుందన్నారు. కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టిసారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్స్ ఇవ్వకుండా స్పోర్ట్స్‌ను పెంచే విధంగా ఉండాలన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఓల్డ్ సిటీలో హిందూ– ముస్లిం అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటారన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

## లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.




# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా చట్టబద్ధ సంస్థలను వాడుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయానికి కేటీఆర్‌పై కేసు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చట్టాన్ని పోలీసులు గౌరవించడం లేదన్నారు. విచారణ సంస్థలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షుద్ర రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా ఇచ్చే నజరానాలు, హోదాలు, తాయిలాలకు, ప్రలోభాలకు అధికారులు గురి కావొద్దన్నారు. చట్టబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 7 జనవరి 2025 | పేజీలు : 8


# మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట

## బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్అర్ అన్నారు. మున్సిపల్ పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం(మెప్మా) ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు  ఆవరణలో సుందర్ నగర్ దుర్గా దేవి స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మెప్మా దుర్గాదేవి స్వయం సహాయక సంఘం క్యాంటీన్ ను మంజూరు చేసిందిని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం  మహిళా ...మిగతా 2లో



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు ఘన సన్మానం

వార్త 8లో



## ఖమ్మం జిల్లాలో రూ. 2 కోట్ల గంజాయి డ్రగ్స్ కాల్చివేత

వార్త 8లో

## ఇళ్ల సర్వేలో ప్రథమ స్థానం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :
ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 95 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో జరిగిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,50,000 దరఖాస్తులు వాటిని పూర్తి స్థాయిలో 99.5 శాతం విచారణ జరిపి ఆన్ లైన్ చేశారని ఆయన అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.




# తుది ఓటర్ జాబితా

## 18 ఏళ్లు నిండితే ఓటర్ నమోదు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను  ప్రచురించిన ప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు  నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా  నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు.   సోమవారం అమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితాలో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణపై  సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఆ



ర్డిఓ కార్యాలయాలు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో  పరిశీలించు కోవచ్చని ఆమె  తెలిపారు. ఒకవేళ  ఓటరు జాబితాలో...మిగతా 2లో



## బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం

వార్త 8లో

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ముత్యాల ముగ్గుల పోటీలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు కొండాపూర్ డివిజన్ పరిధిలో గల 8వ బెటాలియన్ గృహ సముదాయములో గల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు"లి అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతి తస్వీరా బేగం, నజీరా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట




(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలకు మద్దతుగా నిలిచి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రారంభిం చారని అన్నారు.మహిళలు తమ సొంత వ్యాపారా లను ప్రారంభించేందుకు, ఆర్థికంగా స్వతంత్రంగా మారడానికి ప్రోత్సహించడం పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు.ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మెప్మా టీఎంసి భక్కాయ్య, కౌన్సిలర్లు పందరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, స్రవంతి, కాంగ్రెస్ నాయకులు డి.స్కై లాబ్ నాయక్, బెజ్జం సాయి, పొదిలా శ్రీనివాస్, ఎం.నర్సిరెడ్డి, చిలుకూరు బాలు, చల్లా వెంకన్న, అమృతరెడ్డి, బి.శ్రీనివాస్, పి . కృష్ణ, గుడిపాటి నవీన్ పి.శరత్, గిరిధర్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్షం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం

## డివిజన్ కోసం ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

## జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు

**చేర్యాల జనవరి 6 అక్షిత ప్రతినిధి:**







చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ లోను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రస్తావించారని, చేర్యాల ప్రాంత ప్రజలు గత 8 సంవత్సరాల నుండి రెవెన్యూ డివిజన్ కోసం అఖిలపక్ష నాయకులతో కలిసి అనేక పోరాటాలు చేశామని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని చేర్యాలను డివిజన్ గా ప్రకటించాలని, లేనియెడల ఉద్యమాన్ని అంచెలంచే లుగా ఉదృతం చేస్తామని జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం సిద్దిపేట జాయింట్ కలెక్టరుకు జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు ఆధ్వర్యంలో చేర్యాల పట్టణం, చేర్యాల, మద్దూర్, దుల్మిట, కొమురవెల్లి మండలాల నుండి ప్రజాప్రతినిధులు, అఖిలపక్షాల నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెల్లి సిద్దిపేట జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందచేశారు. ముందుగా చేర్యాల పట్టణకేంద్రంలో ర్యాలీగా వెల్లి అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.. అనంతరం మీడియా తో నాయకులు మాట్లాడుతూ అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలను కోరుతూ 8ఏళ్లుగా అనేక పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలోనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికారులతో మాట్లాడి చేర్యాలకు కోర్ట్ మంజూరు చేయించారని తెలిపారు. ఈ ప్రభుత్వం వెంటనే డివిజన్ ఏర్పాటు జిఓను అమలు చేయాలని కోరారు. చేర్యాల డివిజన్ కోసం ఎమ్మెల్యే పల్లా అసేంబ్లీలో ఈ ప్రాంతం భాదలు, ఇబ్బందులు చర్చలో పెట్టి వారిందరిని ఒప్పించడం జరిగిందన్నారు. గతంలో చేర్యాలలో మీటింగ్ పెడితె గత కాంగ్రెస్ లో ఉన్న ఎంపీ, ప్రస్తుత మంత్రి కోమటి రెడ్డి కూడా మద్దత్తు తెలిపారని అన్నారు. ఈ సంక్రాంతి లోపు డివిజన్ ప్రకటించకపోతే ఉద్య మాన్ని అంచెలు అంచేలుగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం, కావున చేర్యాల ప్రాంత ప్రజల కోరికను తక్షణమే ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ జాబితా

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు పరిశీలించి తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరితో సరిపోల్చి చూసారు. కాగా నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్ష ల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు .అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు,25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను



అందచేసి స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.

# ఆదివాసి గిరిజనుల సొసైటీ మధ్యలో గొడవలు సృష్టించాలని చూస్తున్న గిరిజనేతర్లపై చర్యలు తీసుకోవాలి

**మంగపేట, అక్షిత న్యూస్ :**



ములుగు జిల్లా మంగపేట మండలం రామన్నపేట గ్రామంలో ఇసుక క్వారీ సొసైటీలో అందరం ఐక్యమతగా కలిసిమెలిసి ఉన్న మాలో కొంతమంది గిరిజనేతరులు గొడవలు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు, ఆ కొంతమంది గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మండల నాయకులు కొమరం శంకర్ మాట్లాడుతూ మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో ఎస్టి కోయ గిరిజన కులస్తులం కొమరం భీం ఎస్టి ఇసుక క్వారీ సొసైటీ ఏర్పాటు చేసుకొని మేము అందరం ఐక్యమత్తంగా ఒక్క మాట మీద గొడవలు లేకుండా కలిసిమెలిసి ఉన్నాము కానీ అందులో గిరిజనేతర్లు జోక్యం చేసుకొని ఏడుకొండలు అనే వ్యక్తి వచ్చి అమాయాకమైన ఆదివాసి గిరిజనులనకు మాయమాటలు చెప్పి కులాల మధ్య చిచ్చు పెడుతూ మాక్స్ సొసైటీ ఏర్పాటు చేసి మా కులాల మధ్య గొడవలు పెట్టడానికి పన్నాగం పన్నుతున్నాడు కావున ఏ మాక్స్ సొసైటీ కి సంబంధించిన పర్మిషన్స్ ఇవ్వకూడదు అమాయకమైన గిరిజనులను తీవ్రమైన ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎవరైతే ఇబ్బందులు పెడుతున్నరో వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాము అదేవిధంగా 64 యాక్ట్ ప్రకారం మా ఊరిలో ఆల్రెడీ కొమరం భీమ్ క్వారీ సొసైటీ ఉన్నందున గిరిజనేతరులు మా కులాల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించాలని చూస్తే ఊరుకునేది లేదని, అట్టి గిరిజనేతరులపై పైన చట్టారీత్యా చర్యలు తీసుకున్నెందుకు అట్రాసిటీ కేసులు కూడా పెడతామని ఎంత పెద్ద గిరిజనేతుడైన వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పోలేబోయిన నాగార్జున, తల్లడి సునీల్, పోలేకపోయిన వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం




**- మెడల్స్ సాధించిన తైక్వాండో విద్యార్థులను అభినందించిన**

**- నాంపల్లి ఎస్సై శోభన్ బాబు**

**నాంపల్లి, అక్షత న్యూస్:**

తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి ఎస్సై శోభన్ బాబు అన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు భువనగిరి నందు జరిగినవి. ఇట్టి పోటీలలో నాంపల్లి మండల కేంద్రంకు చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో కె. విగ్నేష్ ఐదవ తరగతి బంగారు పతకం కె వర్షిత ఆరో తరగతి ఎం. అర్జున్ మూడవ తరగతి ఎం.ఓలీవ్ శ్రేష్ట ఆరవ తరగతి ఎస్కే. ఆఫ్రిద్ 5వ తరగతి సిల్వర్ మెడల్స్ ను వి. సాత్విక ఆరో తరగతి ఎం మణికంఠ 5వ తరగతి జి. ప్రణవ్ ఆరో తరగతి ఎస్కే. అజ్మల్ ఆరో తరగతి పి.అకిర నందన్ ఆరో తరగతి ఎస్. వర్షిత ఆరో తరగతి వి. శ్రీమాన్ 4వ తరగతి కె.యాదగిరి మూడో తరగతి జె. సుశాంత్ మూడో తరగతి విద్యార్థులు వున్నారు. పథకాలను సాధించిన విద్యార్థులకు సోమవారం నాడు నాంపల్లి ఎస్సై శోభన్ బాబు మెడల్స్ ను సర్టిఫికెట్స్ లను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి నాంపల్లికి చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి.

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

**మంగపేట, అక్షిత న్యూస్ :**



ములుగు జిల్లా మంగపేట మండలం సోమవారం రోజున రాజుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ ఇంటి వద్ద గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రేస్ పార్టీ పిలుపు మేరకు అఖినేపల్లి మల్లారం నుండి చుంచుపల్లి గ్రామం లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రేస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ అదేశం అందుకు కానీ మండల టీసీ పరిధి లోని క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఆరు నుండి ఎనిమిది మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రేస్ నాయకులు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రేస్ సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అదేవిధంగా ములుగులో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ములుగు బస్సు డిపో లో సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి , చిత్రపటాలకు పాలాభిషేకం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల జారి,భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) సంవత్సరానికి 12 వేల రూ' పథకాలను జనవరి 26 నుండి ప్రారంభిస్తామని చెప్పిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటానికి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి,పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కూడా ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని , రాష్ట్రంలో ఇంతవరకు ఇలాంటి ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ఎవరు ప్రవేశపెట్టలేరని, ప్రజాపాలనలో పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచర్యులు,రాయపర్తి గ్రామ పార్టీఅధ్యక్షులుమచ్చరమేష్,డైరెక్టర్లు కాజా మియా, పుల్లూరి దామోదర్, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగుల నరసయ్య, గబ్బెట బాబు, ఉల్లెంగుల యాదగిరి, అఫ్రోజ్ ఖాన్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, వివిధగ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు జనవరి 10 లోపు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి

## -జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కాస్త్రాల సత్యనారాయణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జనవరి 10 లోపు మైనారిటీ అభ్యర్థులు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ -1 ప్రిలిమ్స్ గ్రూప్-2 గ్రూప్ -3 గ్రూప్ -4 పరీక్షలు కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత ఆసక్తి కలిగిన మైనారిటీ



అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్ ఆదాయ కుల ధృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి- 10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆధాని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించాలి

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఆదాని గ్రూప్ అంబూజా సిమెంట్ పరిశ్రమ రద్దు చేసినట్లు ప్రకటించాలని రామన్నపేట అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్బంగా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కొ-కన్వీనర్ ఎండీ రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకుడు ఫజల్ బేగ్ మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయం సేకరణ పెడితే ఏకపక్షంగా ప్రజలంతా వ్యతిరేకించి రెండు నెలలు గడిచిన ఇప్పటికి ఎలాంటి వైఖరి ప్రభుత్వ అధికారుల నుండి రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి అనుమతి లేకున్నా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్న యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని అడ్డుకున్న



ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. పరిశ్రమను గుట్టుచప్పుడుగా పెట్టాలని ప్రయత్నం చేస్తే మరో లగచర్ల లాగా మహా ప్రజా పోరాటం తప్పదని అన్నారు. వెంటనే పరిశ్రమ రద్దును పబ్లిక్ డొమైన్ లో పెట్టి బహిర్గతపరచాలని అన్నారు. కొమ్మాయిగూడెం వెళ్లే దారిలో ప్రతిపాదించిన నూతన కోర్టును కూడా మార్చేందుకు ప్రయత్నం జరుగుతుందని దాని మూలంగా ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమిలోనే కోర్టు నిర్మాణం జరగాలని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన వినతి పత్రానికి జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి నుండి నివేదిక రాగానే బహిర్గత పరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, టిడిపి మండల నాయకులు బండారు పాల్గొన్నారు.

# బతికితే అరక చస్తే కబేలా భారీగా పశువుల తరలింపు

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం పొనుగోడు రోడ్ వద్ద పశువులను తరలిస్తున్న వాహనాలు సీజ్ చేయడం జరిగింది. సోమవారం రోజు గరిడేపల్లి ఎస్ ఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యస్ ఐ తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా సూర్యపేట వైపు నుండి కొన్ని ఎద్దులు, దున్న కుర్రలతో రవాణా వాహనాలు అనుమానాస్పదంగా వస్తుండడంతో వెంటనే మేము వాటిని పక్కకు ఆపి తనిఖీ చేయగా అట్టి వాహనాలలో (31) ఎద్దులు, (10) దున్నపోత్తులు ఆహారం మరియు నీరు అందించకుండా, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా అత్యంత కిరాతకంగా కట్టివేసి ఉన్నట్లు గుర్తించినాము. అంతేకాకుండా ఎటువంటి మెడికల్



అధికారి పత్రాలు కూడా లేవు. వాటిని ఆంధ్ర ప్రదేశ్ రాష్టం, పల్నాడు జిల్లా గురజాల సంతకు తరలిస్తున్నారని తెలిపినారు. కావున అట్టి వాటిని పి యస్ కు తీసుక వచ్చి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ సిహెచ్ నరేష్ తెలిపినారు.

# శ్రీరామ్ నగర్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్కారానికి కృషి చేస్తా.. ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాంనగర్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానందనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ పి. ఎ. సి చైర్మన్ గాంధీ కి ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసి అదేవిధంగా కాలనీ లో మౌలిక వసతులు కల్పించి నందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పి.ఎ.సి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా పి.ఎ.సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే శ్రీరాం నగర్ కాలనీ లో పర్యటిస్తానని, శ్రీ రాం నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలో నే సీ.సీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీ రాం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, విజయ్ కుమార్ రెడ్డి, టి. వి రమణ, ప్రసాద రావు, శ్రీనివాస్, తిరుపతి, టి. వి నారాయణ, దనుంజయ్, ఈశ్వరయ్య, నర్సింహా రెడ్డి, రహమాన్, పాత్రుడు, రంగనాయకులు, రత్నరాజు, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల పై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో... అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (57) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల







పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు...ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.సముద్రాల గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన బుంగ అయిలమ్మ, రెవెన్యూ శాఖకు సంబంధించి, తన 5.23 గుంటల భూమిలో 3.18 గుంటల భూమి రికార్డులలో లేదు, కావున రికార్డును పరిశీలించి, ఆ భూమిని పట్టా చేయుట కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.వెంకిర్యాల గ్రామం, జనగామ మండలానికి చెందిన వాకిటి ఉమ, తన వ్యవసాయ భూమిలో విద్యుత్ కొరకు ట్రాన్స్ ఫార్మర్, పోల్స్ బిగించగా, దానికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు దరఖాస్తు చేసియున్నారు. చీటకోడూరు గ్రామం, జనగామ మండలానికి చెందిన కొత్త మోహన్ రెడ్డి, తన 0-12 గుంటల భూమిని దాసరి మల్లయ్య ఆక్రమించి, బోరు వేసి, పశువుల కొట్టాన్ని వేయగా, ఈ విషయమై తగిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయగలరని ఆర్జీ ద్వారా కోరారు. వావిలాల గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన గుమ్మడి రాజు, 1998 సంవత్సరంలో కొనుగోలు చేసిన తన భూమి దొంగరి శ్రీలత పేరు మీద ఆన్లైన్ లో చూపిస్తోందని, దానిని తొలగించి ఆ భూమిని తన పేరు మీద పట్టా చేయుట కోసం వినతిపత్రం సమర్పించనైనది.తాటికొండ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన భూక్య మల్లేశం, తన 1-30 గుంటల భూమి కబ్జాకాస్తులో ఉన్నందున, ఆ భూమిని పహానీలలో చేర్చి, కొత్త పట్టా పాసు పుస్తకం ఇప్పించుటకు దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు- వెయ్యి గొంతులు విజయవంతానికి కృషి

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో హుజూర్ నగర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేరిగా మట్టపల్లి మాదిగ,ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ, హుజూర్ నగర్ టౌన్ ఎమ్మార్పీఎస్ నాయకులు క్రాంతి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులు కస్తాల నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులు నెమ్మాది మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చింతా సైదులు మాదిగ, కోశాధికారి కస్తాల వేణు మాదిగ, ప్రచార కార్యదర్శి సూర్య మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తల పెడుతున్న ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వేల గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి అని ప్రతి మండలం,గ్రామంలో ఉన్న మాదిగలు కదిలి రావాలి అనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ,గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంకు చెందిన షేక్ మదార్ హాస్పటల్లో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో భారీ నీటి పారుదల,పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయినా చెక్కుని సూర్యాపేట జిల్లా డీసీసీ,ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు,గ్రామ ప్రధాన కార్యదర్శి ముడెం శ్రీనివాసరెడ్డి,కర్నాటి సైదిరెడ్డి తో కలిసి బాధితునికి అందచేశారు.

# శ్రీ చెన్నకేశవ ఆలయానికి వెండి యజ్ఞోపవేతం అందజేసిన తాసిల్దార్ లాల్ బహుదూర్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో స్వయంభు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి తాసిల్దార్ లాల్ బహుదూర్ వెండి యజ్ఞోపవేతాన్ని పూజారి గోవర్ధన చార్యులు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ లకు అందజేసినారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో సన్మార్గంలో నడవాలని దేవాలయ దైవదర్శనాల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందాలని ప్రతి ఒక్కరూ స్వామివారి కృపా కటాక్షములతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోదాసు సుగ్రీవులు, కమిటీ సభ్యులు కొంపెల్లి సురేష్, గంజి నరేష్, శీల నాగభూషణం, సిద్ధం లింగయ్య, కరుణాకర్, రాజశేఖర్, యాట విష్ణు, కనుగంటి మునేశ్వర్, బైరగొని రమేష్, పిండం భాస్కర్, లవణం శ్రీధర్, కవిత, లెంకల ఉమారాణి, బిల్వప్రియ ,లవణం రాధిక, భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎండి అబ్బాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డిలు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఇండ్లు, ఇంటి స్థలాలు లేనివారు జిల్లాలో సుమారు 30 వేల వరకు ఉన్నారన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు గాని ఇళ్ల స్థలాలు గాని ఇవ్వకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు కరోనాతో ఉపాధి కోల్పోయి నిత్యవసర ధరలు







పెరిగి కుటుంబాలను పోషించలేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు జిల్లాలో పూరి గుడిసెలు కిరాయి ఇళ్లల్లో ఉంటున్న వారికి అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు అదే సందర్భంగా జిల్లాలో పటేల్ గూడెం గ్రామంలో గుడిసెలు వేసుకున్న వారికి గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు మంచి చెప్పుల కళ్లెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. దీంతోపాటు నరిపేట మండలం వెల్దండ గ్రామంలో డబుల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలని రాజవరం గ్రామంలో ప్రభుత్వ భూములు గుడిసెలులేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులందరికి రేషన్ కార్డ్స్ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి. అహల్య సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, పుత్కనూరి ఉపేందర్, మునిగల రమేష్, ఎండి షబానా, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శులు గుండె బోయిన రాజు, బొడ్డు కరుణాకర్, ఇంటి వెంకటరెడ్డి, గంగాపురం మహేందర్నాయకులు తూడి దేవదానం, కళ్యాణం లింగం, గోసంగి శంకరయ్య, మినాలాపురం ఎల్లయ్య, తాండ్ర ఆనందం, సుధాకర్, ఎండి గౌసియా, బండ సౌందర్య, పి కనకచారి, అజ్మీర, సురేష్ నాయక్ , ధర్మ బిక్షం, వెంకటేష్, మహేందర్, బెజ్జరబోయిన మల్లేష్, నిర్మల, సింహ స్వామి, బుచ్చమ్మ, ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం జనగామ కలెక్టర్ కార్యాలయం ఏవో మల్సూర్ ధర్నా దగ్గరికి రాగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంసమర్పించారు.

# ఘనంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు గోపన్ పల్లి లోని తన కార్యాలయం లో అంగరంగ వైభవంగా అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి .ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు "జై గంగాధర్" నినాదాల మధ్య ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్ నిర్వహించి, పుష్పగుచ్చాలతో సత్కరించి, శాలువాలు కప్పి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలో భాగంగా కార్పొరేటర్ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ప్రేమకు, నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆశీర్వాదాలు తనకు శక్తిని, ప్రేరణను అందిస్తున్నాయని, మరింత కష్టపడి ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజల అవసరాలను వారికీ అందు బాటులో ఉంటూ వాటిని తీర్చడం తన లక్ష్యమని చెప్పారు. ఈ వేడుకలు డివిజన్ ప్రజల్లో ఆనందాన్ని నింపగా ఒక పండుగ వాతావరణంలో ముగిసాయి.

# ఫాగింగ్ ఆటో ప్రారంభించిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

22 డివిజన్ పోచం మైదాన్ లో నూతన ఆటో ఫాగింగ్ మిషన్ ను కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి పి.ఎం.పిల మండల అధ్యక్షులుగా...! బండారి ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఆర్ఎంపి పి.ఎం.పి మండల సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షునిగా బండారి. ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా దొందుల ఉమామహేష్, గౌరవ అధ్యక్షులు భైరగోనికనకగౌడ్, సెక్రటరీరాపల్లి చక్రపాణి, కోశాధికారి నారాప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఇటికలా అభినయ్, కొంతం రాము,మాడూరి రమణాతం,బాత్తుల రాజేందర్, ఎలికట్టే శ్రీనివాస్, గౌడ్,సీనియర్ నాయకులు అల్లి ఉమాకాంతం, కేతోజుభాస్కర్, మంతెన రమేష్, ఏఎం కృష్ణ, పాల్గొన్నారు.



# సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. సివిల్ సప్లై ఎఫ్సీఐ గోదాం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలిపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీల కూలీరెట్లు పెరుగుదలకు కమిషనర్ అంగీకరించి సంవత్సరమవుతున్న ఇంతవరకు జీఓ ఇవ్వలేదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెరిగిన కూలిరేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు ప్రమాదభీమా 10 లక్షల రూపాయలు కల్పించాలన్నారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే పెంచిన రేట్ల జీఓను విడుదల చేసి హమాలి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దైద దేవయ్య, రామారావు, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ అధ్యక్షులు బాణాల అంజన్రావు, బాలకృష్ణ, కొల వెంకటేశ్వర్లు, పొదిల కృష్ణపాల్గొన్నారు.



# ఎన్.హెచ్.ఎం.యూనియన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ -2025 ఆవిష్కరణలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ డిమాండ్ .నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) లో గత 25 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరి లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు గతంలో తీవ్ర అన్యాయాన్ని చేశాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వవలసి ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని భవిష్యత్తులో వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు సిబ్బందికి



జరిగిన అన్యాయంపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారని ప్రస్తుతం వచ్చినటువంటి ఎన్. హెచ్.ఎం. డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి గంగారబోయిన జ్యోతి, నోముల కవిత ,రాష్ట్ర నాయకులు రౌతు నరసింహ,ఎం. సుమన్, మెతుకు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 21 న హైదరాబాదులో జరిగే లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ శతవర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనవరి 21న రాష్ట్ర సదస్సును నిర్వహించడం జరుగుతుందని శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య పిలుపునిచ్చారు.సోమవారం వైరాలో విక్రమ్ భవనంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ నాయకులు ఎలదండి బాబు అధ్యక్షతన జరిగింది.సివై పుల్లయ్య మాట్లాడుతూ ఈ సదస్సులో మాస్ లైన్ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, కేజీ రామచందర్ జర్నలిస్ట్ సతీష్ చందర్ ఎన్ వేణుగోపాల్ హైకోర్టు అడ్వకేట్ కే నారాయణ జి భార్గవ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. కే రమా కే రంగయ్య ఎం కృష్ణ ఎస్ ఎల్ పద్మ కె సూర్యం వి కృష్ణ అధ్యక్షవర్గంగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ లెనిన్ చనిపోయి నేటికీ 100 సంవత్సరాలు పూర్తవుతుందని రష్యాలో విప్లవం విజయవంతం




చేయడంలో ప్రముఖపా త్రం ఉందని ఆయన అన్నారు. భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్టంగా విప్లవాన్ని అన్వయించి దోపిడీ నుండి విముక్తి చేయటానికి కమ్యూనిస్టు విప్లవ కార్యకర్తలు దృఢ దీక్షతో కృషి చేయాలని ఆయన అన్నారు.భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా విప్లవ పరిస్థితులను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కనుక హైదరాబాదులో జనవరి 21న జరిగే లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డివిజన్ నాయకులు పాశం అప్పారావు కే దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ గీతం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్నేహ గీతము ఫేస్ బుక్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ నగర పరిధిలోని ఏనుమాముల ప్రాంతంలో నిరుపేద వృద్ధులకు చలికాలం సందర్భంగా దుప్పట్లను పంపిణి చేశారు .ఎనుమాములలోని ప్రాంతం లో నిరుపేద వృద్ధులకి ఈ వితరణ చేసారు . ఈ సందర్భంగా స్నేహగీతము అడ్మిన్ దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ శీతాకాలం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దుప్పట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు . సుమారు 220 పంపిణీ చేసినట్లు తెలిపారు. .ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి కులమతాలకు అతీతంగా ముఖ పరిచయం లేని ఫేస్బుక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో స్నేహగీతం వరంగల్ టీమ్ సభ్యులు నీల రమాదేవి , రఘుబాబు, శ్రీరామ్ శ్రీనివాస్ , కొత్తపెల్లి సునీల్ , భాస్కర్ ,రాజు గౌడ్ , పాండురంగం రాజు , సలీం, రాజశేఖర్ , కుమారస్వామి , లింగస్వామి , నరేష్ తదితరులు పాల్గొన్నారు .



# నూతన ఫ్లైఓవర్ ప్రారంభం





**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:.**

ఆరంగర్ చౌరస్తా లో ఉన్న నూతన ఫ్లైఓవర్ ప్రారంభం భాగంగా ప్రజల డబ్బులు జిహెచ్ఎంసి నిధులు 800 కోట్లు



ప్రజాధనంతో నిర్మించిన ఫ్లైఓవర్ పై ఎంఐఎం పార్టీ జెండాలు తోరణాలు కట్టడానికి ఖండించి తక్షణమే వాటిని తీసివేయాలని అధికారులను ఆదేశించి లేని యెడల భారతీయ జనతా పార్టీ ఊరుకునే ప్రసక్తి లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలుపడంతో శంషాబాద్ ఎలైట్ హోటల్లో బిజెపి పార్టీ ప్రోగ్రాంలో ఉన్న వారిని ముందస్తుగా అరెస్టు ప్రయత్నం చేయగా ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ గా నాకు ఆహ్వానం ఉందని చెప్పినా కూడా వినకుండా అడ్డుకోవడం గత నెలనే అది వాస్తవానికి ఇనాగ్రేషన్ జరగాల్సిన ఉంది స్థానిక మజీస్ పార్టీ ఎంపీ అసదు రానందున మళ్లీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని పెట్టి ఒక సీఎం అయి ఉండి కూడా ఇంత చేతగానితనం చేస్తున్నందుకు %వీ×వీ% పార్టీ సొంత నిధులతో పూర్తి చేసినట్టుగా చేతగాని సీఎం వాళ్ళకి వత్తాసు పలుకుతూ ఎంఐఎం ఫ్లెక్సీలు పెట్టడం వెంటనే నాకు తొలగించాలని అధికారులు ఆదేశించిన పట్టించుకోని పరిస్థితిలో పరిస్థితిలో కాంగ్రెస్ దిగజారిన ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది దుర్మార్గంగా పోలీసులను పెట్టి బిజెపి పార్టీని ఆపలేరని ఇలా బలవంతంగా చేసి షాపూర్ పిఎస్ కి తరలించారు అరెస్టులతో మా బిజెపి పార్టీని ఆకలేరని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.



# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు ఘన సన్మానం



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్ ను కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవకుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షమ్మీ, యూనియన్ సభ్యులు బాబా, ఇస్మాయిల్, సుభాని, సలీం, రవి, సలీమా, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా లో రూ. 2 కోట్ల గంజాయి డ్రగ్స్ కాల్చివేత

## -831 కేజీల గంజాయి,11 గ్రాముల ఎండిఎంఎ దాహనం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం మధిర నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబడిన 831 కేజీల గంజాయి 11గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను గోపాల్ పేట్ గ్రామం తల్లాడ మండలంలో ప్రభుత్వ అమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో సోమవారం కాల్చివేశారు.డిస్పోజల్ అధికారి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు రూ. 2 కోట్ల విలువ చేసే గంజాయి డ్రగ్స్‌ను దాహనం చేశారు.డ్రగ్స్‌ను కాల్చివేసిన అధికారుల్లో డిప్యూటి కమిషనర్ జి జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్ జి గణేష్ డీసీఈఓ నాగేందర్‌రెడ్డి ఎస్‌హెచ్‌ఓలు పాల్గన్నారు.గంజాయి డ్రగ్స్‌ను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందిచారు.

# ఖమ్మంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించారు.ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ దాసరి శ్రీనివాస్ గాదరి బాబు కరాటే వేణు జమ్మి వీరబాబు పేరం మల్లయ్య కుమ్మరి వీరబాబు దారా సంజీవరావు నల్లపు రమేష్ బింద రమేష్ చింతపల్లి వెంకన్న నారుమల్ల వెంకన్న మీనయ్య తోగరు భాస్కర్ ఫిరంగి నరసింహారావు మున్నా అంతోటి నవీన్ సైదా చప్పిడి ప్రభాకర్ జి శ్రీనివాస్ పి ఉపేందర్ జంగం రమేష్ తొగరు రమేష్ చింతల రవి ఎజ్జు ఏలియా కొర్లపాటి చిరంజీవి కొట్టే నాగేందర్ నామ ఏసురత్నం కొప్పుల రామారావు జి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :

మహబూబ్ నగర్ పట్టణంలోని హెూటల్ ప్రశాంత్ ను ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం సోమవారం తనిఖీ చేశారు.హెూటల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా తనిఖీ చేయడం జరిగింది ఇట్టి తనిఖీలో భాగంగా, చికెన్ బిర్యాని మరియు కొన్ని ముడి పదార్థాలను సేకరించడం జరిగింది వీటిని నాణ్యత ప్రమాణాల కోసం స్టేట్ ఫుడ్ లాబరేటరీ పంపించడం జరుగుతుంది. ఏమైనా కల్తీ నిర్ధారణ జరిగితే చట్టపరంగా క్రిమినల్ కేస్ రిజిస్టర్ చేపడుతుంది. అలాగే హెూటల్లో అపరిశుభ్ర వాతావరణమునకై నోటీసు జారీ చేయబడింది మరియు కేసు రిజిస్టర్ చేయబడింది. ఈ తనిఖీలలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.విజయ్ కుమార్ మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్, శ్రీలత జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, మనోజ్ కుమార్, ఇంచార్జ్ ఆఫీసర్ మరియు కరుణాకర్, అంజలయ్య ఆఫీస్ సబార్డినేట్ ఉన్నారు.



# పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీ స్కూల్ మెటీరియల్





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలోని సుమారు 35,000 అంగన్వాడి కేంద్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించినట్టు రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రాంచంద్రన్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ వచ్చిన ఆమె విలేఖరులతో మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీ స్కూల్ మెటీరియల్, యూనిఫాం దుస్తులు ఆయా అంగన్వాడిలకు అందించామని ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న అంగన్వాడిలు, ప్రభుత్వ భూములున్న చోట భవనాలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడిలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, గ్రుడ్లు, అరటి పండ్లు, అమృతాహారం అందుతున్నాయా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని కోరారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, అంగన్వాడి టీచర్ చిన్నమ్మ లున్నారు.

# వ్యక్తిగత భద్రతపై షీటీం అవగాహన

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ షీ టీమ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత గురించి మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్థాలను గురించి అవగాహన ఎస్ఐ కె.నరేష్ కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దోసాపటి గణేష్, ఉపాధ్యాయులు వెంకట్రెడ్డి, మెహరాజ్, ఎండీ.వాజీద్, సక్రు, నర్సరాజు, జానయ్య, ప్రమీల, కానిస్టేబుల్ మధు విద్యార్థులు పాల్గొన్నారు.

